

నిత్యాన్నదానానికి విరాళం

విజయవాడ : దుర్గా మల్లేశ్వరస్వామి గుడిలో నిత్యాన్నదానానికి గుంటూరుకు చెందిన మెట్టు బలరామిరెడ్డి, వెంకమ్మలు రూ.1,00,116 విరాళాన్ని అందజేశారు.



పానకం హక్కులకు వేలం

మంగళగిరి : లక్ష్మీనృసింహస్వామి గుడిలో పానకం విక్రయ హక్కులకు బుధవారం వేలం జరిగింది. రూ.1,11,69,999.90 లకు పాటదారు దక్కించుకున్నారు.

నేటితో ముగియనున్న పింఛన్ల పంపిణీ



నెహ్రూనగర్: వైఎస్సార్ పెన్షన్ కానుకను గుంటూరు జిల్లాలో బుధవారం లబ్ధిదారుల ఇళ్లకు వలంటీర్లు వెళ్లి అందజేశారు. నాలుగో రోజు జిల్లాలో 97.85 శాతం పంపిణీ పూర్తయింది. నేటితో పింఛన్ల పంపిణీ ముగియనుంది.

న్యూస్‌రీల్

ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్‌లో శిక్షణకు దరఖాస్తులు

పాత గుంటూరు : గుంటూరు-2 డిపోలో హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ స్కూల్‌లో డ్రైవర్లకు త్వరలో శిక్షణ ప్రారంభించనున్నట్లు డిపో మేనేజరు షేక్ అబ్దుల్ సలామ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ డ్రైవింగ్ స్కూల్‌లో ఇప్పటి వరకు 12 బ్యాచ్‌లు శిక్షణ పూర్తి చేసుకున్నాయని, 13వ బ్యాచ్‌కు 16 మంది నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. గుంటూరు పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని లైట్ మోటార్ వెహికల్ లైసెన్స్ కలిగిన (కారు, జీప్) డ్రైవర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. వివరాల కోసం 8897371003, 7382894585 ఫోన్ నంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

యార్డుకు 40,677 బస్తాల మిర్చి



కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు బుధవారం 40,677 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ-నామ్ విధానం ద్వారా 38,822 బస్తాల అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్-5, 273, 341, 4884, సూపర్-10 రకాల మిర్చి సగటు ధర రూ.9,800 నుంచి రూ.23,500 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.9,500 నుంచి 26,000 వరకు లభించింది. ఏసీ కామన్ రకం క్వింటాలుకు రూ.9,000 నుంచి రూ.22,500 వరకు పలికింది. ఏసీ ప్రత్యేక రకాల మిర్చికి రూ.10,000 నుంచి 26,000 వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.14,500 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 13,298 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

సాగర్ నీటిమట్టం



విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం బుధవారం 525.10 అడుగుల వద్ద ఉంది. జలాశయం నుంచి ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 27,930, ఎస్ఎల్‌బీసీకి 900 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 856.20 అడుగుల వద్ద ఉంది.

రాష్ట్రంలో కులగణన నివేదిక వెలువడేలా చూడాలి

ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు వినతి

తెనాలి: రాష్ట్రంలో కులగణనకు నియమించిన కమిటీ తన నివేదికను త్వరలో సమర్పించేలా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చొరవ తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన తెనాలిలో విలేకరులతో మాట్లాడుతూ జనాభా లెక్కలు లేని కారణంగా దేశంలో బీసీ కులాలకు రాజకీయ ప్రాధాన్యం లేకుండా పోతోందని గుర్తుచేశారు. 2021లో చేపట్టే జనాభా లెక్కల్లో కులగణన చేస్తామని ప్రకటించిన బీజేపీ ఇంత వరకు ఆచరణలోకి తేలేదని చెప్పారు. రాష్ట్రంలో బీసీ కులగణన బాధ్యతను బీసీ మంత్రి సీహెచ్ వేణుగోపాలకృష్ణకు గత ఏప్రిల్‌లో అప్పగించినట్లు తెలిపారు.

సాగునీటి సమాచారం



తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల) : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద బుధవారం 3,225 క్యూసెక్కులు విడుదల చేశారు. హై లెవల్ కాలువకు 156, బ్యాంక్ కెనాల్‌కు 1,076, తూర్పు కెనాల్‌కు 60, పశ్చిమ కెనాల్‌కు 73, నిజాంపట్నం కాలువకు 117, కొమ్మమూరు కాల్వకు 1,575 క్యూసెక్కులు వదిలారు.

నిమ్మకాయల ధరలు



తెనాలిటౌన్: గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్ యార్డులో బుధవారం నిమ్మకాయలు క్వింటాలు కనిష్ట ధర రూ.2,600, గరిష్ట ధర రూ.4,300, మోడల్ ధర రూ.3,200 వరకు పలికాయి.

అభయమిర్చినారు

మేలురకం మిర్చినారు c/o రెంటచింతల

- 42 నర్సరీలు నెలవు
- 150 ఎకరాలలో విస్తరణ
- ఉమ్మడి జిల్లాలోనే అత్యధికంగా ఇక్కడే..
- వేలాది మందికి ప్రత్యక్షంగా ఉపాధి
- తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల రైతులూ రాక



రెంటచింతలలోని ఓ నర్సరీలో కళకళలాడుతున్న మిర్చినారు

రెంటచింతల: ఎండు మిరప ఘాటునైనా... భగభగ మండే మండుటెండ ధాటినైనా తట్టుకొనెడి దిట్ట లున్న జిల్లా గుంటూరే అని అన్నట్లుగా ఉమ్మడి జిల్లా ఖ్యాతిని మరింత ఇనుమడింపజేస్తున్నారు రెంటచింతల నర్సరీ నిర్వాహకులు. రోళ్లు పగిలే ఎండలే కాదు... నోట్లో పెట్టుకున్నంతనే భగభగ మంట పుట్టించే మేలురక మిర్చిపంటకు కావాల్సిన నారుకు కేరాఫ్‌గా నిలిచిన రెంటచింతల ప్రస్తుతం హార్టికల్చర్ హబ్‌గా పేరుపొందింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు చెందిన రైతులూ ఇక్కడ మేలురక మిర్చి నారు లభిస్తుందనే నమ్మకంతో తరలివస్తుంటారు.

రైతుల ఉత్సాహం

రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా రెంటచింతలలో 42 నర్సరీలు ఉన్నాయి. మొదట మూడు, నాలుగు నర్సరీలే ఉండేవి. ఉద్యానశాఖాధికారులు ఇక్కడ రైతుల్లో అవగాహన కల్పించడం వల్ల గత మూడేళ్లలో నర్సరీల ఏర్పాటుకు రైతులు ఉత్సాహం చూపారు. ఈ ఏడాది మరో ఆరు నర్సరీల ఏర్పాటుతో మొత్తం సంఖ్య 42కు చేరింది. మొత్తం 150 ఎకరాలలో ఈ నర్సరీలు షేడ్‌నెట్‌లలో విస్తరించి ఉన్నాయి. ఒక్కొక్క ఎకరాకు 18 వేల ట్రేలలో (18 లక్షల మొక్కలు) మిర్చినారును పెంచవచ్చు. దీంతో ఇక్కడ ఈ ఏడాది సుమారు 26.40 కోట్ల మొక్కల మిర్చినారును పెంచి రైతులకు అందించనున్నట్లు నర్సరీ నిర్వాహకులు తెలిపారు.

హైబ్రీడ్ మిర్చినారూ లభ్యం

రైతులకు ఇక్కడ పలు రకాల హైబ్రీడ్ మిర్చి నారూ దొరుకుతుంది. దీంతో రాష్ట్రంలోని గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల రైతులే కాక తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్, మహబూబాబాద్, వరంగల్ తదితర జిల్లాల నుంచి, కర్ణాటకలోని పలు ప్రాంతాల నుంచి వందలాది మంది రైతులు ఇక్కడి మిర్చినారు కొనుగోలుకు వస్తారు.

నర్సరీలతో రైతుల ఒప్పందం

ఇక్కడి నర్సరీల్లో మొక్క 75 పైసలు నుంచి రూ.2.10 పైసలు వరకు రకాన్ని బట్టి విక్రయిస్తుంటారు. కొందరు రైతులు విత్తనాలను ఇచ్చి ఒక్కొక్క ట్రేకి ఇంత నగదు అని ముందుగానే నిర్వాహకులతో ఒప్పందం చేసుకుంటారు. ఎకరాకు సుమారు 13 వేల నుంచి 15 వేల వరకు మొక్కల మిర్చి నారు అవసరమవుతుంది. ఆ మేరకు నారు పెంపునకు నర్సరీలతో రైతులు ఒప్పందాలు చేసుకుంటారు. ఈ నర్సరీల వల్ల ఈ ప్రాంతంలో ప్రత్యక్షంగా వేలాది మందికి జీవనోపాధి లభిస్తోంది.

ముందుగానే బయానా ఇస్తాం



రెంటచింతల షేడ్‌నెట్ నర్సరీల నిర్వాహకులు ఎక్కువ మంది మిర్చి రైతులే. మేలైన నారుకు వీరు అభయమిస్తుంటారు. అందుకే మాకు నమ్మకం. తక్కువ ఖర్చుతో మంచి నారును కొనుక్కుని వెళ్తుంటాం. ముందే బయానా ఇచ్చి ఒప్పందం చేసుకుంటాం.

– జెరిప్తొ శ్రీను, బాసిత్‌నగర్ గ్రామం, కామేపల్లి మండలం, ఖమ్మం జిల్లా, తెలంగాణ రాష్ట్రం

మేలైన నారు లభిస్తుందని నమ్మకం



ఇక్కడ మేలురక నారు దొరుకుతోంది. మా ప్రాంతంలో మిర్చి నారును పెంచుకునే విధానంపై రైతులకు ఇప్పటికీ అవగాహన లేదు. రెంటచింతలలో ఎక్కువ నర్సరీలు ఉండటం వల్ల రెండు, మూడు రకాల హైబ్రీడ్ రకాల కొనుగోలు కోసం వస్తుంటాను.

– వడితే మునినాయక్, తిమ్మాయిపాలెం, నల్గొండ జిల్లా, తెలంగాణ

శాస్త్రవేత్తలతో అవగాహన కల్పించాం



ఇక్కడ నర్సరీ నిర్వాహకులూ మిర్చి రైతులే. ఎన్నో ఏళ్లుగా ఆ పంట సాగు చేస్తున్న వారే. అందుకే వారికి నారుపై మంచి అవగాహన ఉంది. జిల్లా ఉద్యానశాఖ అధికారి బిల్లా జాన్ బెన్ని శాస్త్రవేత్తలతోపాటు బెంగళూరు చెందిన ఐ.ఐ.హెచ్.ఆర్. శాస్త్రవేత్తలతో మిర్చినారు పెంపకంపై జాగ్రత్తలు వివరించాం.

– వై.మోహన్, ఉద్యానశాఖ అధికారి, గురజాల



కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, పోతుల సునీత, హెనీ క్రిస్టినా, కలెక్టర్ రంజిత్‌బాషా

పరిశ్రమలకు పచ్చతివాచీ

శాసనమండలి చీఫ్‌విప్ డాక్టర్ ఉమ్మారెడ్డి

బాపట్ల: పరిశ్రమలను ప్రోత్సహించేందుకు పచ్చ తివాచీ పరిచి స్వాగతం పలుకుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చీఫ్‌విప్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గంలోని బొడ్డువానిపాలెం గ్రామంలో శర్వాణి బయో ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ శంకుస్థాపన శిలాఫలకాన్ని వర్చువల్ విధానంలో తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల కలెక్టరేట్ నుంచి కలెక్టర్ పి.రంజిత్ బాషా, శాసన మండలి చీఫ్ విప్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ పోతుల సునీత, గుంటూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా పాల్గొన్నారు. ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాపట్ల జిల్లా అద్దంకిలోని బొడ్డువానిపాలెంలో స్థాపిస్తున్న శర్వాణి బయోఫ్యూయల్ పరిశ్రమ జిల్లాకు తలమానికం కానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పర్యావరణహిత పరిశ్రమగా రూ.220 కోట్లతో నిర్మితమవుతున్న ఈ సంస్థ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు. 200 మందికి పరోక్షంగా మరో 100 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించే అవకాశం ఉందని చెప్పారు. నూకలు, తడిసిన, విరిగిన ధాన్యం, మొక్కజొన్న ముడిపదార్థాలుగా ఈ పరిశ్రమ నడుస్తుందని, దీనివల్ల రైతులకు మంచి జరుగుతుందని వివరించారు. ఈ పరిశ్రమ రోజుకు 200 కిలో లీటర్ల ఇథనాల్ ఉత్పత్తి చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో శర్వాణి బయోఫ్యూయల్స్ ప్రతినిధులు, కొవనాతి సాయి వెంకట్ కుమార్, శంకర్ రెడ్డి, బాపట్ల జిల్లా పరిశ్రమల అధికారి ఎస్.మదన్మోహన శెట్టి, సహాయ సంచాలకులు సి.సూరిబాబు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ గోపికృష్ణ, డీటీసీపీఓ గురవారెడ్డి, డీహెచ్ఓపీ జనమ్మ, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ వి.వి.రామకృష్ణ, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బీవీ రత్నగుప్త, యువ పారిశ్రామికవేత్తలు పిన్నిబోయిన శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటర్ల జాబితా తయారీ

జిల్లాలో ఓటర్ల జాబితా తయారీ పారదర్శకంగా చేస్తున్నట్లు కలెక్టర్ పి.రంజిత్ బాషా చెప్పారు. దీనికి రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని కోరారు. బుధవారం ఓటర్ల జాబితా సవరణపై కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు నిరంతర ప్రక్రియ అని చెప్పారు పోలింగ్ కేంద్రాల మార్పుల ప్రతిపాదనలు ఎన్నికల కమిషన్‌కు పంపామని వివరించారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు కె.కోటేశ్వరరావు, కె.వి.రామకృష్ణ, టి.కృష్ణ మోహన్, డి.రవి, జి.శ్రీనివాసరావు, ఐ.మాల్యాద్రి పాల్గొన్నారు.



నయీమ్ రాసిన 'ఫిజిక్స్ అన్విల్డ్ ట్వంటీ మిస్టీరియస్ ఫీనామినన్ ఎక్స్‌ప్లోర్డ్' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

'భౌతిక' భాగ్యశీలి

- అద్భుతాలు ఆవిష్కరిస్తున్న రచయిత నయీమ్
- అధ్యాపకుడిగా పనిచేస్తూనే నిత్య పరిశోధనలు
- ఇప్పటికే రెండు పుస్తకాల ఆవిష్కరణ
- త్వరలో మరో గ్రంథం ఆవిష్కరణ
- కోవిడ్ మందుల విశ్లేషణ జర్నల్‌కు అంతర్జాతీయ గుర్తింపు



డాక్టర్ నయీమ్

అద్దంకి: ఆయనో భౌతికశాస్త్ర అధ్యాపకుడు. విద్యార్థులకు సులభతరంగా బోధించడమే ఆయన పని. కానీ నిత్య పరిశోధకుడిగా మారారు. సమాజ హితం కోసం భౌతికశాస్త్రంలోని పలు అంశాలపై గ్రంథాలు రచిస్తూ జ్ఞాన సుమగంధాలు వెదజల్లుతుతున్నారు. ఆయన పేరు నయీమ్. పట్టణంలోని కట్టా రామకోటేశ్వరరావు ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో భౌతిక శాస్త్ర అధ్యాపకులు.

కుటుంబ నేపథ్యం ఇదీ..

పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు చెందిన షేక్ జుబేదా, మోహిద్దీన్‌బాషా కుమారుడు డాక్టర్ షేక్ మొహ్మద్ నయీమ్. చిన్నతనం నుంచి ఆయనకు ఫిజిక్స్‌పై ఆసక్తి ఎక్కువ. వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నుంచి ఎమ్మెస్సీ ఫిజిక్స్‌లో పట్టా పొందారు. దీంతోపాటు బీఈడీ, ఎంఫిల్, పీహెచ్‌డీ చేశారు. 2012లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా భౌతికశాస్త్ర అధ్యాపకుడిగా ఎంపికయ్యారు. ఎందరో విద్యార్థులకు భౌతిక శాస్త్రం బోధించారు.

విద్యార్థుల్లో భయం పోగొట్టడానికి..

భౌతిక శాస్త్రం అంటే విద్యార్థులు భయపడడాన్ని నయీమ్ గమనించారు. దీంతో సరళమైన పదాల్లో పాఠ్యాంశాల బోధనకు శ్రమించారు. క్లిష్టమైన అంశాలనూ సులువుగా చెప్పేలా తనను తాను మార్చుకున్నారు. నైపుణ్యం సాధించి సఫలీకృతులయ్యారు. అంతటితో ఆగకుండా అందరికీ భౌతికశాస్త్రం సులువుగా అర్థమవ్వాలన్న సమున్నత ఆశయంతో 'మ్యాజిక్ ఆఫ్ ఫిజిక్స్ డిస్కవరింగ్ హిడెన్ వండర్స్', 'ఫిజిక్స్ అన్విల్డ్ ట్వంటీ మిస్టీరియస్ ఫీనామినన్ ఎక్స్‌ప్లోర్డ్' అనే పుస్తకాలను రాసి ఆవిష్కరించారు. భౌతికశాస్త్ర మేధావుల మన్ననలు పొందారు. 'మిస్టీరియస్ ఆఫ్ ఫినామినన్ ఎక్స్‌ప్లోర్డ్' పుస్తకాన్ని గతనెల 26న ఆవిష్కరించారు. త్వరలో కాన్సెప్ట్స్ అండ్ మిస్ కాన్సెప్ట్స్ అనే మరో పుస్తకాన్ని పాఠకులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇది అచ్చు దశలో ఉంది.

నిత్య అధ్యయన శీలి

నయీమ్ నిత్య అధ్యయనశీలి. అంతర్జాతీయ జర్నల్స్‌కు పరిశోధనాపత్రాలు సమర్పిస్తున్నారు. ఆయన సాధించిన కొన్ని విజయాలు ఇవీ..

- అంతర్జాతీయ ఎల్సేనియర్, స్ప్రింగర్ జర్నల్‌లో నయీమ్ రాసిన 35కుపైగా పరిశోధనా పత్రాలు ప్రచురితమయ్యాయి.
- యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ ఆధ్వర్యంలో నయీమ్ మూడు సదస్సులు నిర్వహించారు.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతిభా ప్రోత్సాహకం అందుకున్నారు.
- ఏడీ సైంటిఫిక్ ఇండెక్స్ ద్వారా ప్రపంచ సైంటిస్ట్ ర్యాంకులో స్థానం సంపాదించారు.
- కరోనా వైరస్‌పై చికిత్సకు ఉపయోగపడే ఔషధాల గుర్తింపునకు కంప్యూటేషనల్ విధానం కనుగొని అప్పటి విద్యాశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ నుంచి ప్రశంసలు అందుకున్నారు.
- కేంద్రీయ విద్యా మంత్రిత్వ శాఖ, ఢిల్లీ విశ్వవిద్యాలయం సమన్వయంతో మూడు భౌతిక శాస్త్ర కోర్సుల మూల్యాంకనం చేశారు.
- డిగ్రీ కళాశాల కమిషనర్ ద్వారా రెండు భౌతిక శాస్త్ర అంశాల పాఠ్య ప్రణాళిక తయారు చేశారు.
- 12కుపైగా కోర్సులు, 15కి పైగా అంతర్జాతీయ సదస్సులకు హాజరయ్యారు.
- పనిచేస్తున్న కళాశాలలో గతంలో నాక్ కో-ఆర్డినేటర్‌గా ఐకేసీ విధులు నిర్వహించారు.

ఆరోగ్య సురక్ష వరం



అద్దేపల్లిలో గ్రామస్తులకు మందుల కిట్లు అందిస్తున్న మంత్రి నాగార్జున

మంత్రి మేరుగ నాగార్జున వెల్లడి

అద్దేపల్లి(భట్టిప్రోలు): పేదలకు జగనన్న ఆరోగ్య సురక్ష వరమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున చెప్పారు. భట్టిప్రోలు సచివాలయం-2 పరిధిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో మంత్రి నాగార్జున పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలనేది సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆశయమన్నారు. వైద్యశిబిరంలో వైద్య పరీక్షలతోపాటు ఉచితంగా మందులు అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వైద్యశిబిరంలో 504 మందికి పరీక్షలు నిర్వహించారు. వైద్యులు సీహెచ్ రామలక్ష్మి, ఎ.శ్రీనివాసరావు, రాజేశ్వరి, ఫయాజ్ వైద్యసేవలు అందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దారా రవికిరణ్మయి, ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, వైస్ ఎంపీపీ కొత్తరపు పిచ్చయ్యశాస్త్రి, ఉప సర్పంచ్ బుర్లె రామప్రసాద్, మండల ప్రత్యేక అధికారి, జిల్లా పశు సంవర్ధకశాఖాధికారి ఎం.హనుమంతరావు, ఎంఈవో నీలం దేవరాజు, కో-ఆప్షన్ సభ్యులు షేక్ సలీమ్, ఎంపీటీసీ సభ్యురాలు గద్దె సుశీల, వైఎస్సార్ సీపీ జిల్లా యువజన విభాగం కార్యదర్శి పీజీ అరుణ్‌శాస్త్రి, తహసీల్దార్ డి.వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ గుమ్మా చంద్రశేఖరరావు, మండల జేసీఎస్ కన్వీనర్ గోవర్ధనగిరి చినబుజ్జి తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

మెరి'సాయి దివ్య' ప్రయోగాలు

- బుల్లి ఉపగ్రహాల రూపశిల్పి
- స్ట్రాటో ఆవరణలోకి మరో శాటిలైట్
- స్పెయిన్‌లో బీ2 స్పేస్ కంపెనీతో కలిసి బీడబ్ల్యూశాట్ పేలోడ్ ప్రయోగం
- గతేడాది తొలి ప్రైవేట్ రాకెట్ ప్రయోగంలోనూ భాగస్వామ్యం



తన బృందంతో కలిసి బీడబ్ల్యూశాట్‌ను చూపుతున్న సాయిదివ్య

తెనాలి: తెనాలికి చెందిన బుల్లి ఉపగ్రహాల రూపశిల్పి కొత్తమాసు సాయిదివ్య మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. తాను రూపొందించిన క్యూబ్‌శాట్-బీడబ్ల్యూశాట్‌ను స్పెయిన్ దేశంలో అక్కడి బీ2 స్పేస్ కంపెనీ సాయంతో బుధవారం స్ట్రాటో ఆవరణలోకి ప్రయోగించారు. ఉపగ్రహ కమ్యూనికేషన్ రంగంలో పీహెచ్‌డీ స్కాలర్ అయిన సాయిదివ్య ప్రయోగించిన పేలోడ్లలో ఇది మూడోది కావటం విశేషం. 280 గ్రాముల ఈ పేలోడ్‌ను ఇక్కడి తన సొంత 'ఎన్-స్పేస్‌టెక్' అనే సంస్థలో తన బృందంతో కలిసి ఆమె తయారుచేశారు.

ఇదీ నేపథ్యం

శాటిలైట్ కమ్యూనికేషన్ రంగంలో రీసెర్చ్ స్కాలర్‌గా పనిచేస్తున్న కొత్తమాసు సాయిదివ్య బాపట్ల ఇంజినీరింగ్ కాలేజీలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ చేశారు. కేఎల్ యూనివర్సిటీలో కమ్యూనికేషన్ అండ్ రాడార్ సిస్టమ్స్‌లో ఎంటెక్ చేశారు. తన థీసిస్‌లో భాగంగా తన నివాసంలోనే 'ఎన్-స్పేస్‌టెక్' అనే సొంత కంపెనీని ఆరంభించారు. అంతరిక్ష సాంకేతికతను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావటం, తక్కువ ఖర్చుతో బుల్లి ఉపగ్రహాల తయారీని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. తొలిగా లక్ష్యశాట్ పేరుతో క్యూబ్‌శాట్‌ను తయారుచేసి, గతేడాది మార్చిలో యునైటెడ్ కింగ్‌డమ్ నుంచి బీ2 స్పేస్ సహకారంతోనే స్ట్రాటో ఆవరణలోకి విజయవంతంగా ప్రయోగించారు. ఎక్కువ ఎత్తుకు వెళ్లగలిగిన బెలూన్ సాయంతో పంపిన 400 గ్రాముల లక్ష్యశాట్, భూతలం నుంచి 26 కిలోమీటర్ల ఎత్తుకు వెళ్లి, స్ట్రాటో అవరణలో కొన్ని గంటల ఉండగలిగింది.

ప్రైవేట్ ర్యాకెట్ ప్రయోగంలో భాగస్వామి

తర్వాత కొద్దినెలల్లోనే దేశంలో జరిగిన తొలి ప్రైవేట్ రాకెట్ ప్రయోగంలో సాయిదివ్య భాగస్వామి కాగలిగారు. స్కై రూట్ అనే ప్రైవేటు సంస్థ విక్రమ్-ఎస్ రాకెట్‌ను శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి సబ్ ఆర్బిట్‌లోకి ప్రయోగించారు. ఆ రాకెట్ తీసుకెళ్లిన మూడు పేలోడ్లలో తెనాలిలో సాయిదివ్య రూపొందించిన లక్ష్యశాట్-2 పేలోడ్ ఒకటి కావటం గమనించాల్సిన అంశం.

స్ట్రాటో ఆవరణలో అధ్యయనానికి బీడబ్ల్యూశాట్

ఆ క్రమంలోనే సాయిదివ్య తమిళనాడుకు చెందిన శక్తిప్రియ, బాపట్ల, కాకినాడలకు చెందిన రెహమాన్, ఉత్తేజ్‌తో కలిసి బీడబ్ల్యూశాట్‌ను తయారుచేశారు. మయన్మార్ దేశంలోని ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులకు శాటిలైట్ టెక్నాలజీపై వీరు ఇక్కణ్నుంచే ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తున్నారు. ఆ బోధనలో భాగంగానే తయారుచేసిన బీడబ్ల్యూశాట్‌ను మయన్మార్ తీసుకెళ్లి అక్కడి విద్యార్థులకు ప్రదర్శించారు. డిమాన్‌స్ట్రేషన్ ఇచ్చారు. అనంతరం బీ2 స్పేస్ కంపెనీ సహకారంతో స్పెయిన్‌లో ప్రయోగించారు. తాజా పేలోడ్‌తో స్ట్రాటో ఆవరణంలోని ఉష్ణోగ్రత, తేమ, ఆల్టిట్యూడ్ ప్రెషర్, యూవీ ఇంటెన్సిటీ, ఎంత వెలుతురు ఉంది అనే డేటా సేకరణ వీలవుతుందని బుధవారం సాయంత్రం సాయిదివ్య స్థానిక విలేకరులకు తెలిపారు. స్కైరూట్ సంస్థతో కలిసి త్వరలో జరగనున్న విక్రమ్-1 రాకెట్ ప్రయోగంలో భాగస్వామ్యం కానున్నట్టు చెప్పారు. రాకెట్‌లో ప్రయోగించే ఐయూ క్యూబ్‌శాట్ పేలోడ్ రూపకల్పనలో ఉన్నట్టు వివరించారు. తన తొలి పేలోడ్ నుంచి ఇప్పటివరకు తన భర్త రఘురామ్, అత్తమామలు కొత్తమాసు కుమార్, చంపకవల్లి, తండ్రి కేఎస్ ప్రసాద్ సహకారం మరువలేనిదని పేర్కొన్నారు.

క్లుప్తంగా

జిల్లాలో అక్రమార్కులపై 81 కేసులు నమోదు

అక్రమ రేషన్ బియ్యమంటూ వచ్చిన కథనంపై ఖండన

నరసరావుపేట: జిల్లాలో ఈ ఏడాది ఇప్పటి వరకు రేషన్ సరుకుల పంపిణీలో అవకతవకలకు పాల్పడుతున్న వారిపై 81 కేసులు నమోదు చేసి చర్యలు తీసుకున్నట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎస్.పద్మశ్రీ పేర్కొన్నారు. బుధవారం ఒక దినపత్రికలో (సాక్షి కాదు) అక్రమ రేషన్ బియ్యం వ్యాపారులపై చర్యలేవి ? అంటూ ప్రచురితమైన కథనానికి స్పందించిన ఆమె వివరణ ఇచ్చారు. పంపిణీలో డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లు, రైస్ మిల్లర్లు, నల్లబజార్లకు తరలించే వ్యక్తులపై 6ఏ కేసులు నమోదు చేసి, వారి వద్ద నుంచి 2646 క్వింటాళ్ల బియ్యం సీజ్ చేశామని వెల్లడించారు. పౌరసరఫరాలు, రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు నిత్యం సరుకుల పంపిణీలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ అక్రమాల్ని అరికడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు.

ఉత్కంఠగా కృష్ణా- ప్రకాశం జిల్లా టెస్ట్ మ్యాచ్



ఆరు వికెట్లు తీసిన కృష్ణా జిల్లా జట్టు బౌలర్ చిన్నా

నరసరావుపేట: ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఏసీఏ ఎస్కేఆర్‌బీఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న సెంట్రల్ జోన్ అంతర్ జిల్లాల మూడు రోజుల బాలుర టెస్ట్ క్రికెట్ మ్యాచ్‌లు ఉత్సాహభరితంగా సాగుతున్నాయి. కృష్ణా, ప్రకాశం జిల్లా జట్ల మధ్య మ్యాచ్‌లో నిన్నటి ఓవర్ నైట్ వికెట్ నష్టానికి 12 పరుగులతో బుధవారం బ్యాటింగ్ ప్రారంభించిన కృష్ణా జిల్లా జట్టు 47.4 ఓవర్లలో 181 పరుగులుకు ఆలౌట్ అయింది. కృష్ణా జిల్లా జట్టులోని వరుణ్ సాత్విక్ 75 పరుగులు చేయగా ప్రకాశం జిల్లా జట్టులోని సుమిత్ర, నవీన్‌లకు చెరో మూడు వికెట్లు లభించాయి. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ప్రకాశం జిల్లా జట్టు ఆట ముగిసే సమయానికి తొమ్మిది వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేసింది. ప్రకాశం జిల్లా జట్టులోని చిన్నారావు 50 పరుగులు చేయగా, కృష్ణా జిల్లా జట్టులోని చిన్నా ఆరు వికెట్లు సాధించాడు. రేపు మూడో రోజు ఆట కొనసాగుతుందని గ్రౌండ్ అడ్మినిస్ట్రేటర్ ఎస్.సీతాపతిరావు తెలిపారు.

ఎన్‌ఎస్‌ఎల్ కంపెనీ నుంచి ఇబ్బందుల్లేకుండా చర్యలు

- కంపెనీని సందర్శించిన ఎమ్మెల్యే కోన
- వ్యర్థాలు బయటకు విడుదల చేయడం లేదని స్పష్టం చేసిన ప్రతినిధులు



కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోన

పిట్టలవానిపాలెం: ఎన్ఎస్ఎల్ కంపెనీ నుంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని బాపట్ల శాసన సభ్యుడు కోన రఘుపతి తెలిపారు.చందోలు సమీపంలోని ఎన్ఎస్ఎల్ కంపెనీ కారణంగా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని, వాతావరణం కలుషితమవుతోందని ఎమ్మెల్యే దృష్టికి స్థానిక ప్రజాప్రతినిధులు తీసుకువెళ్లారు. దీంతో బుధవారం ఆయన కంపెనీని సందర్శించారు. సమస్యపై సాంకేతిక నిపుణులు, కంపెనీ ప్రతినిధులతో చర్చించారు. వ్యర్థాల్ని సమీపంలోని పంట కాలువలోకి విడుదల చేస్తున్నారని, కంపెనీ పొగ గొట్టం నుంచి దుర్వాసన వస్తోందని, పంపుల్లోంచి ఎర్రటి రంగులో నీరు వస్తోందని పొగతో పాటు కొన్ని రకాల నలకలు వస్తున్నాయని ఎమ్మెల్యే కోన రఘుపతి దృష్టికి ప్రజాప్రతినిధులు తీసుకువచ్చారు. కాలుష్యం వల్ల ఎంపీటీసీ మాజీ సభ్యుడు కొండవీటి శ్రీనివాసరావుకు కన్ను కూడా దెబ్బతిందని తెలిపారు. ఈ విషయాలపై కంపెనీ సాంకేతిక నిపుణులు మాట్లాడుతూ వ్యర్థాల్ని విడుదల చేయడం లేదని, రీసైక్లింగ్ ప్రక్రియ ద్వారా నీటిని శుద్ధి చేసుకుని మరలా వినియోగిస్తున్నామని తెలిపారు. కంపెనీ నుంచి వచ్చే పొగ దుర్వాసన వస్తున్న మాట వాస్తవమేనని అంగీకరించారు. ఫిల్టర్లు ఏడాదికి ఒకసారి మార్చాలని, అయితే అవి తొమ్మిది నెలలకే చెడిపోతున్నాయని, దీని వల్ల వాసన వస్తోందని తెలిపారు. ఫిల్టర్లను మార్చుకునేలా చూస్తామని చెప్పారు. గతంలో బాయిల్ కోసం బొగ్గును వినియోగించేవారమని, కొంతకాలంగా వరి ఊకను వినియోగిస్తున్నామని దీని వల్ల పొగలో నలకలు వస్తున్నాయని తెలిపారు. భూమిలో నీరు రంగు విషయంలో ఇటీవల 10 కిలోమీటర్ల రేడియస్‌లో పరీక్షించారని, కంపెనీ వల్ల అలా జరగడం లేదని పేర్కొన్నారు. యాజమాన్య ప్రతినిధులతో మాట్లాడిన అనంతరం విలేకరులతో ఎమ్మెల్యే కోన మాట్లాడారు. ప్రభుత్వంతో చర్చించి కంపెనీ నుంచి ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎన్ఎస్ఎల్ కంపెనీ రావడం వల్ల ఈ ప్రాంతంలో వందలాది మందికి ఉపాధి అవకాశాలు లభించినట్లు తెలిపారు. భూమిలో నీరు రంగు మారిన విషయంలో పరీక్షించి కారణాల్ని తెలుసుకుంటామని చెప్పారు. ఏది ఏమైనప్పటికీ కంపెనీ కారణంగా ప్రజలు ఇబ్బంది పడకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఆయన వెంట ఎంపీపీ షేక్ బాజీ, ఏపీ రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ హుస్సేన్, పార్టీ మండల అధ్యక్షులు ఉయ్యూరి లీలా శ్రీనివాసరెడ్డి, పార్టీ నాయకులు మునీర్, వాలి శివారెడ్డి, కరీముల్లా, అజీమ్ పాల్గొన్నారు.

రేపటి నుంచి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు

గుంటూరు వెస్ట్(క్రీడలు): ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-14, 17 బాలబాలికల క్రీడా పోటీలు శుక్రవారం నుంచి నిర్వహించనున్నట్లు నిర్వహణా కార్యదర్శి జి.ప్రతాప్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చేబ్రోలు మండలం వేజండ్లలోని జెడ్పీ హైస్కూల్‌లో అండర్-17 బాలబాలికల వాలీబాల్, బాల్ క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 7న చిలకలూరిపేట ఏఎంజీ స్కూల్‌లో బాలబాలికల బాక్సింగ్, బాలుర బాస్కెట్ బాల్ పోటీలు, ఉప్పలపాడులోని జెడ్పీహెచ్‌ఎస్‌లో బాలికల ఫుట్‌బాల్ పోటీలు, తాడేపల్లిలోని ప్రో షట్లర్స్ బ్యాడ్మింటన్ అకాడమీలో బాలబాలికల షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు, గుంటూరులోని అమరావతి రోడ్డులోని ఇండియన్ రైఫిల్ షూటింగ్ అకాడమీలో బాలబాలికల రైఫిల్ షూటింగ్ ఎంపిక నిర్వహిస్తామన్నారు. ఈ నెల 9న ఏఎంజీ స్కూల్ చిలకలూరిపేటలో అండర్-14, 17 బాల బాలికల జూడో, నెట్‌బాల్ పోటీలు, గుంటూరు హిందూ స్కూల్‌లో బాలబాలికల చెస్ పోటీలు, జెడ్పీహెచ్ పొన్నెకల్లులో బాలబాలికల టేబుల్ టెన్నిస్ పోటీలు, జెడ్పీహెచ్‌ఎస్ కొమెరేపూడిలో యోగా పోటీలు ఏర్పాటు చేశామన్నారు. 10వ తేదీన జెడ్పీహెచ్‌ఎస్ చినకాకానిలో అండర్-14 బాలబాలికల కబడ్డీ పోటీలు, ఎన్ఎస్ఆర్ఆర్ జెడ్పీహెచ్‌ఎస్ చిరుమామిళ్లలో అండర్-17 బాలబాలికల షూటింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 11న నరసరావుపేటలోని మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్లో అండర్-14 బాలికల బాస్కెట్ బాల్ పోటీలు, జెడ్పీహెచ్ఎస్ పానుగుపాడులో బాలబాలికల బాల్ బ్యాడ్మింటన్ పోటీలు, గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డులోని శుభం క్రికెట్ అకాడమీలో అండర్-14 బాలుర క్రికెట్ పోటీలు, తెనాలి ఏఎస్ఎన్ స్టేడియంలో బాలబాలికల వెయిట్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 12న నిడమర్రు జెడ్పీహెచ్‌ఎస్‌లో అండర్-14, 17 బాల బాలికల ఖో-ఖో పోటీలు, గుంటూరు బీఆర్ స్టేడియంలో బాలబాలికల తైక్వాండో పోటీలు, జెడ్పీహెచ్ఎస్ కొమెరేపూడిలో అండర్-14, 17 బాలబాలికల ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

‘జగనన్న ఆరోగ్య సురక్ష’తో అందుబాటులో వైద్యం

కలెక్టర్ రంజిత్ బాషా



పేరలిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సందర్శిస్తున్న జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, ఎమ్మెల్యే కోన రఘుపతి

కర్లపాలెం: ప్రజలందరికీ వైద్యం అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల్ని గ్రామాల్లో ఏర్పాటు చేస్తోందని కలెక్టర్ పి.రంజిత్ బాషా చెప్పారు. కర్లపాలెం మండలం పేరలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆయన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే కోన రఘుపతితో కలసి సందర్శించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవల్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిబిరాల ద్వారా ప్రభుత్వం నిపుణులైన వైద్యులతో గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి నాణ్యత కలిగిన మందుల్ని అందజేస్తోందని తెలిపారు. మందుల పంపిణీ ఒకచోటే కాకుండా, అన్ని శిబిరాల్లో పంపిణీ చేయాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. వైద్యం శిబిరం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలించారు. పౌష్టికాహార పదార్థాల్ని రుచి చూశారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి జేఏఎస్ కిట్లు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన మల్లెల కాంతమ్మ తనను కుమారులు చూడటం లేదని రోదిస్తూ కలెక్టర్ రంజిత్ బాషా దృష్టికి తెచ్చింది. వెంటనే ఆయన ఈ విషయాన్ని ఆర్డీవో దృష్టికి తీసుకు వెళ్లాలని తహసీల్దార్ కేశవ నారాయణరావును ఆదేశించారు. ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ ప్రభుత్వం వైద్యానికి పెద్దపీట వేసిందని చెప్పారు. పేద వారు ఆసుపత్రికి వెళితే వేలల్లో ఖర్చు అవుతుందనే ఉద్దేశంతో సీఎం జగన్ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల్ని ఏర్పాటు చేశారని తెలిపారు. అనంతరం వైఎస్సార్ సీపీ జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు చల్లా రామయ్య ఏర్పాటు చేసిన ట్రై సైకిల్‌ను పేరలి గ్రామానికి చెందిన దివ్యాంగుడు షేక్ సుభానీకి ఆయన అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లెల వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ కాగిత బుల్లియ్య, వైఎస్సార్ సీపీ కర్లపాలెం మండల అధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు, ఏఎంసీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, డీఎంఅండ్‌హెచ్‌వో ఎస్. విజయమ్మ, డీపీవో దాసరి రాంబాబు, డాక్టర్లు రిషీ భార్గవ్, రమేష్, శ్రీమానిక, రమ్య, సుహానా బేగం, సిబ్బంది పాల్గొన్నారు.

సమగ్రశిక్షలో పోస్టులకు సర్టిఫికెట్ల పరిశీలన

గుంటూరు ఎడ్యుకేషన్: సమగ్రశిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భవిత కేంద్రాల్లో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు బోధనకు సంబంధించి, కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేయనున్న పోస్టులకు అర్హులైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన బుధవారం నిర్వహించారు. పాత బస్టాండ్ సెంటర్లోని జిల్లా పరీక్ష భవన్‌లో ఆయా పోస్టులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నిర్వహించిన సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియను సమగ్రశిక్ష ఏపీసీ జి.విజయలక్ష్మి పర్యవేక్షించారు. ఆమె మాట్లాడుతూ హియరింగ్, విజువల్లీ ఇంపేర్డ్, ఎంఆర్ కేటగిరీ పోస్టులకు సంబంధించి ఆన్‌లైన్‌లో 144 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. వీటిలో హెచ్ఐ, వీఐ కేటగిరీల వారీగా 63, ఎంఆర్ కేటగిరీ కింద 81 ఉండగా, రెండు రోజుల వ్యవధిలో 99 మంది అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి చేసినట్లు వివరించారు. మిగిలిన అభ్యర్థులు గురువారం సాయంత్రం లోపు సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరుకావాలని సూచించారు. సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి చేసుకున్న అభ్యర్థులకు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో నియామకాలు చేపడతారని తెలిపారు.

మెరుగైన విద్యుత్ సరఫరా ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి మేరుగ నాగార్జున
- పెరవలిలో నూతన సబ్‌స్టేషన్ ప్రారంభం



పెరవలిలో సబ్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున

పెరవలి(వేమూరు): వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం నూతన విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. వేమూరు మండలంలోని పెరవలిలో రూ. 4.5 కోట్లతో నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెరవలిలో ఏర్పాటు చేసిన సబ్‌స్టేషను వల్ల పెరవలిపాలెం, పెరవలి, చావలి, కోడిపర్రు, పెనుమర్రు గ్రామాలకు మెరుగైన విద్యుత్ సరఫరా లభిస్తుందన్నారు. వినియోగదారులకు 24 గంటలు విద్యుత్ సరఫరా చేసేందుకు నూతనంగా సబ్ స్టేషన్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. భట్టిప్రోలు మండలంలోని వెల్లటూరు, అమర్తలూరు మండలంలోని ఇంటూరు, చుండూరు మండలంలోని పెదగాదెలవర్రుల్లో నూతనంగా సబ్ స్టేషన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. వేమూరు నియోజకవర్గంలో స్వర్గీయ ఆలపాటి ధర్మరావు విద్యుత్ శాఖ మంత్రిగా ఉన్నపుడు వేమూరు, చుండూరు, చేబ్రోలు మండలాల్లో మాత్రమే సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేశారన్నారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి హయాంలోనే ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాల ద్వారా ఇప్పటిదాకా పెరవలికి రూ. 30,62,40,387 లబ్ధి చేకూరిందని ఆయన వెల్లడించారు. ప్రజల్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు, అవినీతి లేకుండా సంక్షేమ పథకాలు అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా విద్యుత్‌శాఖ అధికారి మురళీకృష్ణ, డీఈ చిరంజీవి, గ్రామ సర్పంచ్ దాది వెంకట లక్ష్మీరాజ్యం, ఎంపీపీలు యల్లమాటి మోహన్, జాలాది రూబేను, రాపర్ల నరేంద్ర, జెడ్పీటీసీ సభ్యురాలు గాజుల హేమలత, ఎంపీటీసీ సభ్యురాలు దాది రజని కుమారి, చుండూరు గ్రామ సర్పంచ్ వుయ్యూరి అప్పిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బొల్లిముంత ఏడుకొండలు, నేతలు దాది సుబ్బారావు, దాసరి ముత్తయ్య, దాసరి మోహన రావు, తోటకూరు అంబ్రిష్ పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ AP ఓపెన్‌స్కూల్ ద్వారా డైరెక్ట్ 10th ఒకే సం॥లో ఇంటర్(AllGroups)&B.A.,B.Com,B.Sc,BBA,BCA, MBA,MCA,B.Tech,M.Tech,Diploma,ప్రైవేట్స్ స్కూల్, అమరావతిరోడ్, గుంటూరు. 7386406839

COACHING

■ లాంగ్‌టర్మ్ కోచింగ్ ఫర్ EAPCET-2024 (AP & TS) అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన. హాస్టల్ వసతి కలదు. ఇంటర్ ట్యూషన్స్ చెప్పబడును. సం॥ శ్రీదివ్య ఇన్‌స్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 73967 55801

REAL ESTATE

FLAT FOR SALE

■ గుంటూరు నల్లపాడు జంక్షన్‌లో మెయిన్ రోడ్ మీద రీస్యూ ఫుల్ ఫినిష్డ్ 2BHK ఫ్లాట్స్ 30 లక్షలు మాత్రమే. (ఫుల్ బ్యాంక్ లోన్తో) గృహ ప్రవేశమునకు సిద్ధంగా ఉన్నవి. 9441692934

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 9659057777

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థ లలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థ లలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 88024 89999

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థ లలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521

■ బంగారం బ్యాంకులలో ఇతర ప్రైవేటు సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) సంప్ర॥ 7416484247

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ (100% జెన్యూన్) సంప్ర ✆ 945 945 3338

OLD AGE HOME

■ TANMAYEE ఓల్డ్ ఏజ్ హోమ్, విజయవాడ, వృద్ధులు, అనారోగ్యముతో ఉన్న మీ కుటుంబ సభ్యులను మాహోమ్‌లో చేర్పండి మా కుటుంబ సభ్యులవలే చూసుకుంటాము. ఫోన్: 8897730222, 7989911010, 9573000987.

WANTED

■ చారటీపేట గుంటూరులో ప్రతిరోజు డ్రైవింగ్ విజ్ఞాపన ప్రార్థన చేయగల స్త్రీ/పు॥కావలెను. CNG+ పెట్రోల్‌కారు (Hundai 2021) అమ్మబడును. డ్రైవర్ పెళ్ళి సంబంధాలు కొరకు సంప్ర: 7989721270

■ గుంటూరు, అరండల్‌పేట నందు త్వరలో ప్రారంభం కానున్న ఫ్యాబ్రిక్ డిజైనర్ షోరూం నందు కంచిపట్టు శారీస్, డిజైనర్ ఫ్యాబ్రిక్స్ & మ్యాచింగ్స్, మెన్ షూటింగ్ & షర్టింగ్ విభాగాల యందు అనుభవం కలిగి వాక్ చాతుర్యం గల యువతీ యువకులు కావలెను. టైలర్స్, బిల్లింగ్ ఆపరేటర్, స్టోర్ మేనేజర్, అకౌంటెంట్, హెల్పర్స్, సెక్యూరిటీ, క్లీనింగ్ స్టాఫ్ కావలెను. సం: 98858 44555

■ ఫైనాన్స్ ఇండస్ట్రీలో ఫీల్డ్ మరియు టెలికాలింగ్ కోసం కలెక్షన్ ఏజెంట్లు కావాలి స్థానం: గుంటూరు, విజయవాడ. బాకీ ఉన్న అప్పులు వసూలు చేయడానికి ఆన్‌సైట్ సందర్శనలను నిర్వహించండి. ఫీల్డ్ డేట్ వసూళ్లలో అనుభవం ఉంటే ప్రాధాన్యత ఇవ్వబడును. సం: 95570 27272, dhiraj.chiruvella@credresolve.com

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్‌టైమ్/ ఫుల్‌టైమ్‌గా వర్క్ చేస్తూ 15 వేలు ఆపైన సంపాదించే అవకాశం. 91777 36926

■ రామకృష్ణ హోంకేర్ సర్వీసెస్ (AP NO-1) VJA, HYD శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, వంట/ ఇంటి పని, బేబీ కేర్ వర్కర్స్ కావలెను భో+వ+జీ: 15-21 వేలు ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 62812 08656, 62812 08600

■ Male Nursing Staff, డ్రైవర్లు మరియు E-Bikes నందు పనిచేయుటకు సేల్స్ మేనేజర్స్ కావలెను. సంప్ర॥ 9346370090, 8008687038

■ కృష్ణ సాయి క్లాత్ శారీస్ నందు పనిచేయుటకు హెల్పర్లు పురుషులు/స్త్రీలు కావలెను. ఆకర్షణీయమైన జీతం సంప్ర॥ అశోక్‌నగర్, 4/1, గుంటూరు. 9885513844

■ చేబ్రోలు, నారాకోడూరు, స్పిన్నింగ్ మిల్లు నందు అనుభవం కలిగిన సెక్యూరిటీ ఆఫీసర్, ASO మరియు సె॥ గార్డ్స్ కావలెను. డ్యూటీ 12hrs, ఫ్రీ రూం సబ్సిడి మీల్స్ కంపు. జీతం:12k-16k, 6302252059

■ ఆఫీసులు, షోరూంలు, షాపింగ్‌మాల్స్, లి॥ కంపెనీల్లో 10th, ఇంటర్, డిగ్రీ, B.Tech చదివి ఖాళీగా ఉంటున్న వారికి మా సంస్థ ద్వారా ప్లేస్‌మెంట్స్.ఓన్లీఆఫీస్‌వర్క్. 9010597395, 9666257398

■ పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెట్‌లైఫ్‌లో డిస్ట్రిబ్యూషన్ మేనేజర్స్ & ఇన్సూరెన్స్ మేనేజర్స్ కావలెను. P/T వర్క్ ఫ్రమ్ హోమ్, శాలరీ + ఇన్సెంటివ్ + కమిషన్, నో ఎగ్జామ్ ఆన్‌రోల్ జాబ్ స్త్రీ/పు. 9949839400

■ స్మైల్ డెంటల్ క్లినిక్స్ నందు పనిచేయుటకు EHS నందు అనుభవం కలిగిన డేటా ఆపరేటర్ కావలెను. బృందావన్ గార్డెన్స్, గుంటూరు. 8919067356

■ గుంటూరు ఆటోనగర్‌లోని ప్రముఖ పెట్రోలు బంక్ నందు పనిచేయుటకు మేనేజర్ కావలెను. అనుభవం బట్టి జీతం. సంప్ర: 7799689889, 8074546302

■ ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం: 7K to 10K. టైమింగ్స్ : 10 AM - 5.30PM Contact: ✆9848387179

■ అర్జంటుగా దాచేపల్లి దగ్గర గల సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. రూం ఫ్రీ, తక్కువ రేటులో భోజనం. సంప్ర॥ 84648 35928, 6304488636, 9951660117

■ తెనాలిలోని ప్రముఖ ట్రాన్స్‌ఫార్మర్స్ కం॥ నూతన బ్రాంచ్ నందు MS ఆఫీస్, Excel, టైపింగ్ అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్ మరియు క్వాలిటీ కంట్రోల్ విభాగం నందు B.Tech ఫ్రెషర్స్ అభ్యర్థులు కావలెను. 9490157852

■ ప్రముఖMNCకంపెనీలో ASOగా పనిచేయుటకు డిగ్రీ అర్హత కలిగిన గృహిణులు, Rtd.ఉద్యోగులు & వన్ లైంట్‌గా 10thక్లాస్ పాస్ అయిన అభ్యర్థులు కావలెను. జీతం+అలవెన్స్ ✆9848647051, 9059150774

■ షాప్‌లో వర్క్ చేయుటకు గుమస్తా, Tally నందు అనుభవం కలిగిన అకౌంటెంట్ మరియు ముఠావాళ్లు కావలెను. గుంటూరు సిటీ లోకల్ వారు మాత్రమే 8142842888, 8712346578

■ షాలోమ్ ఇంగ్లీషు మీడియం స్కూల్ హాస్టల్ నందు పనిచేయుటకు గ్రాడ్యుయేట్ & పోస్ట్ గ్రాడ్యుయేట్ వార్డెన్స్ (M/F) కావలెను. గుంటూరు. 9652163168, 9014935213

■ ఫీల్డ్ వర్క్ లేకుండా రియల్ ఎస్టేట్‌లో వర్క్ చేస్తూ మంచి ఆదాయం సంపాదించుకునే అవకాశం. అందరూ అర్హులే అనుభవం లేనివారికి కూడా ట్రైనింగ్ ఇవ్వబడును. సంప్ర: 9010320501

■ తాడేపల్లిలో ప్రముఖ గేటెడ్ కమ్యూనిటీ, మంగళగిరి దగ్గర కొరుగల్లో ప్రముఖ యూనివర్సిటీ, సె.గార్డ్స్ : 13.14 వేల,సెక్యూరిటీ సూపై 18వేల, Urgent గా కావలెను . Q.10 / డిగ్రీ,డ్యూటీ 12 గం॥ల, వ: 45లోపు ✆ 78427 05192

■ ప్రముఖ హోమ్‌కేర్ సర్వీసెస్ హైదరాబాద్ లో వృద్ధులకు,పేషెంట్లకు సేవచేయుటకు, బేబీకేర్, ఇంటి/వంటపనికి స్త్రీ/పు కా॥, జీ: 18,000-25000/-రూం+భో॥ఫ్రీ. ఫోన్: 8390343765

■ డ్వాక్రా మహిళలు, రిటైర్డ్, నిరుద్యోగులు పెట్టుబడి పెట్టకొని ఇంట్లో ఉంటూ కొవ్వొత్తులు, పెన్సిల్స్, పేపర్ ప్లేట్స్ చేసి ఇవ్వండి. డీల్ పేమెంట్, సబ్సిడీ లోన్స్ Ph: 9491993545

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను పేషెంట్లను చూసుకొనుటకు వర్కర్స్ /నర్సులు కావలెను. ఉచిత వసతి + భోజనం. జీతం:18K. Ph:9640468899/ 9640258899

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ఎడిషన్ రూ. 475/- మాత్రమే
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
గుంటూరు
97030 13015
97034 67843
92904 02000

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వీర జవాన్ గోపరాజుకు ఘన నివాళులు


శ్రద్ధాంజలి ఘటించిన మంత్రి నాగార్జున



నివాళి అర్పిస్తున్న మంత్రి నాగార్జున

పల్లెకోన(భట్టిప్రోలు): భట్టిప్రోలు మండలం పల్లెకోనలో బుధవారం జవాన్ పురమా గోపరాజు (26)కు ఘన నివాళులర్పించారు. రాజస్థాన్‌లోని జస్పల్ మీర్ వద్ద పాకిస్తాన్ బోర్డర్‌లో విధి నిర్వహణలో భాగంగా గోపరాజు ఈ నెల 24న గుండెపోటుతో మృతి చెందిన సంగతి తెలిసిందే. స్వగ్రామంలో బుధవారం నిర్వహించిన పెదకర్మలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. మంచి భవిష్యత్తు ఉన్న జవాను అకస్మాత్తుగా మరణించడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. గోపరాజు కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు నాంచారయ్య- మంగమ్మలను పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ శేరు శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ బొల్లెద్దు రాజమ్మ, ఆళ్లమూడి, రాచూరు సర్పంచులు పెద్దిశెట్టి రాంబాబు, జయవరపు రాధాకృష్ణమూర్తి, ఎంపీటీసీ సభ్యులు దున్నా తిరుపతిబాబు, ఎక్స్ సుబేదార్ మేజర్ గౌస్‌బేగ్, పలువురు విశ్రాంత హవాల్దార్లు, సుబేదార్లు, మిలటరీ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇంద్రియాల అదుపుతో జీవితం సుఖమయం



అభిభాషిస్తున్న పెద జీయర్‌స్వామి

బాపట్ల: ప్రతి ఒక్కరూ ఇంద్రియాల్ని అదుపులో ఉంచుకుని మాట్లాడాలని, లేనిపక్షంలో అవి మనుష్యుల్ని పెడదోవ పట్టిస్తాయని శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ అష్టాక్షరీ సంపత్కుమార పెద జీయర్‌స్వామి బోధించారు. హిందూ ధర్మ ప్రచారక్ బెజవాడ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం ప్రత్యేక అనుగ్రహ భాషణం చేశారు. ఈ సందర్భంగా పెద జీయర్‌స్వామి మాట్లాడుతూ ఇంద్రియాలు ప్రేరేపించే వాటిని విజ్ఞులైన వారు గ్రహించి, భగవంతుడ్ని నమ్మి నడుచుకుని జీవితాన్ని సుఖమయం చేసుకోవాలని ఉపదేశించారు. ఇందుకోసం బృందావనం పుణ్య భూమిలో ఆరు రోజుల పాటు యజ్ఞ యాగాది కార్యక్రమాలతో గడిపే అద్భుతమైన అవకాశం కల్పించామని, అందరూ ఆహ్వానితులేనని తెలిపారు. కార్యక్రమంలో అమ్మడు, బాబూ నాగేంద్ర, కొటికం సుబ్బారావు గురుస్వామి, వెల్లంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుల అరెస్టు

అద్దంకి: సంతమాగులూరు మండలం కొమ్మాలపాడులో జరిగిన హత్య కేసులో నిందితుల్ని బుధవారం పోలీసులు పుట్టావారిపాలెం అడ్డరోడ్డులో అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన మూడు కర్రలు, ఆటోను స్వాధీనం చేసుకున్నారు. సీఐ ప్రభాకర్ తెలిపిన వివరాల మేరకు.. సంతమాగులూరు మండలంలోని కొమ్మాలపాడు గ్రామానికి చెందిన కాలేషాగారి ఖాదర్ బాషా ఎనిమిది సంవత్సరాల కిందట పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామానికి చెందిన షేక్ అన్వర్ బాషా చెల్లెలు ఫరీద్ బీని వివాహం చేసుకున్నాడు. ఈ క్రమంలో కొన్నేళ్లకు భార్యాభర్తల మధ్య సఖ్యత లోపించింది. తరచూ గొడవలు జరుగుతూ ఉండేవి. ఈ నేపథ్యంలో ఫరీద్ బీ తనను తన భర్త, అత్తమామలు హింసిస్తున్నారని అన్నకు ఫోన్ చేసి చెప్పింది. దాంతో ఆగ్రహించిన అన్వర్ బాషా ఎందుకు వేధిస్తున్నాడో తెలుసుకునేందుకు బావకు ఫోన్ చేసినా తీయలేదు. దీంతో అన్వర్, బావకు అతని తల్లిదండ్రులకు బుద్ధి చెప్పాలని నిర్ణయించుకున్నాడు. గత నెల 4న స్నేహితులైన తెలగొర్ల శ్రీనివాసు, షేక్ ఖాజావలి, షేక్ సైదాతో కలసి బావ, తన చెల్లెలిని బాగా హింసిస్తున్నాడని చెప్పాడు. ఈ క్రమంలో అదేరోజు సుమారు ఒకటిన్నర సమయంలో అన్వర్ స్నేహితులతో కలసి ఆటోలో కర్రలు వేసుకుని బావ ఇంట్లోకి ప్రవేశించాడు. బయట మంచంపై నిద్రిస్తున్న అతని తండ్రి సైదా తలపై గట్టిగా ఇనుప రాడ్‌తో కొట్టాడు. కేకలు విని బయటకు వచ్చిన ఖాదర్‌వలి తనను కొట్టడానికి బావమరిది వచ్చాడని గ్రహించి అక్కడ నుంచి బాబాయి ఇంటికి వెళ్లి విషయం చెప్పాడు. వారితో కలసి ఇంటికి వచ్చి అన్వర్‌తో గొడవ పడ్డారు. ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. దీంతో ఖాదర్ బాషా, అతని తండ్రి సైదాకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, సైదా గత నెల 7న చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సీఐ ప్రభాకర్ తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి, బుధవారం పుట్టావారిపాలెం అడ్డరోడ్డులో నిందితుల్ని ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఏ వన్‌గా ఉన్న అన్వర్ దొరకాల్సి ఉందని తెలిపారు.

మరో 148 మొబైల్ ఫోన్లు అప్పగింత



అప్పగించిన మొబైల్ ఫోన్లతో ఏఎస్పీ, బాధితులు.

నగరంపాలెం: మొబైల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు తిరిగి అప్పగించే ప్రక్రియను గుంటూరు సైబర్ క్రైం పోలీసులు కొనసాగిస్తున్నారు. 148 మంది బాధితులకు రూ.30.50 లక్షలు ఖరీదు చేసే ఫోన్లను బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయ(డీపీఓ) ఆవరణలో జిల్లా ఐటీ కోర్ నోడల్ అధికారిణి, జిల్లా ఏఎస్పీ (పరిపాలన) కె.సుప్రజ అందజేశారు. ఆమె మాట్లాడుతూ మొబైల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితుల సౌకర్యార్థం ఈ ఏడాది మొదట్లో జిల్లా ఎస్పీ ఆరిఫ్‌హఫీజ్ నేతృత్వంలో వాట్సాప్ నంబర్ 8688831574 అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. దాని ఆధారంగా ఎటువంటి ఎఫ్ఐఆర్ లేకుండా బాధితులకు సెల్‌ఫోన్లను అందిస్తున్నామని అన్నారు. ఫోన్లు పోగొట్టుకున్న వారు వెంటనే సీఈఐఆర్ సిటిజన్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. తమిళనాడు మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, తెలంగాణ రాష్ట్రాల నుంచి అధిక ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఐటీ కోర్ ఎస్ఐ శ్రీనాథ్, ఏఎస్ఐ రాందాస్‌రెడ్డి, సిబ్బంది కరిముల్లా, రమేష్ పాల్గొన్నారు.

డాబా పైనుంచి జారి పడి వ్యక్తి మృతి

యడ్లపాడు: డాబా పైనుంచి ప్రమాదవశాత్తూ జారి పడి ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండలంలోని తనుబొద్దివారిపాలెంలో జరిగింది. గ్రామానికి చెందిన అమర్తలూరి సుబ్బారావు (83) మంగళవారం తన ఇంటి డాబాపై వర్షపు నీరు నిలిచి ఉండటంతో వాటిని తొలగించేందుకు వెళ్లాడు. ఆ క్రమంలో కాలుజారి పైనుంచి కిందపడ్డాడు. ఈ ఘటనలో తలకు, కాళ్లకు తీవ్రంగా గాయాలవడంతో కుటుంబ సభ్యులు 108లో చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై శేషసాయి తెలిపారు.

గుంటూరు నగరపాలక సంస్థ

ఆర్.ఓ.సి.నెం. 710577/2023/A2-II తే.27-09-2023

టెండర్ కం బహిరంగవేలం నోటీసు

గుంటూరు నగరపాలక సంస్థకు చెందిన గాంధీ పార్క్, ఫుడ్ కోర్టు మరియు పార్కింగ్ లకు సంబంధించి 2023-24 సం॥ [illegible] తేది.13-10-2023 [illegible] గం॥ 11.00 నుండి గం॥11.30 వరకు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం [illegible] గం॥11.30 నుండి బహిరంగ వేలము నిర్వహించబడును. [illegible]

క్ర.సం.	ఐటెం నెం	ఐటెం పేరు	ధరావత్తు మొత్తము	సాల్వెన్సీ/సెక్యూరిటీ డిపాజిటు	లీజు కాలము
1	13	గుంటూరు నగరపాలక సంస్థ యాజమాన్యంలోని గాంధీ పార్క్ లోపల [illegible] ఫుడ్ కోర్ట్ [illegible] 1855.91 చ.గ (172.42 చ.మీ.) (Back side of the jalaiah market)లో [illegible]	రూ.50,000/-	రూ.1,00,000/-	[illegible] నుండి మూడు నెలలు మాత్రమే
2	25	గాంధీ పార్క్ నందు [illegible] పార్కింగ్ [illegible]	రూ.50,000/-	రూ.1,00,000/-	ఉత్తర్వులు ఇచ్చు తేది నుండి మూడు నెలలు మాత్రమే

1. [illegible]
2. [illegible] 18% [illegible]
3. Extra Ordinary Gazette [illegible] తే.13-02-2023 [illegible]
4. [illegible] రూ.100/- తే.12-10-2023 సాయంత్రం గం. 5.00 [illegible]
5. [illegible] (under taking) [illegible]
6. ఐటెం నెం 13 గాంధీ పార్క్ ఫుడ్ కోర్ట్ [illegible]
7. ఐటెం నెం.25 గాంధీ పార్క్ పార్కింగ్ [illegible] తే.13-02-2023 [illegible]

[illegible]

సం/- కమీషనరు
గుంటూరు నగరపాలకసంస్థ